MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/2001 10:52 Page 1



# విజయవాడ వార్త

## అక్రమ మద్యం రవాణ,విక్రయాల పై ఉక్కుపాదం

విజయవాడ, అక్టోబరు 23 (ప్రభాతవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని, ఎక్సైజ్ చట్టాలనుమరింత పటిష్టంగా అమలుచేయనున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ సీహెచ్.శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ అన్నారు.విజయవాడ



కరెన్సీ నగర్‌లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఏసీఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఎక్సైజ్అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలనేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిఅమలు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగాఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ మద్యం దుకాణాలు,బార్ల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగాపాటించేలా తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపైచర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలనుగుర్తించడంలో నిరక్ష్యం వహించకుండా, విధి నిర్వహణలోబాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దుప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం రవాణా కాకుండా నిరంతర నిఘా ఏర్పాటుచేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం సరఫరాను అడ్డుకునేందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అక్రమమద్యం తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యాలయ డిప్యూటీ కమిషనర్ వివేక్,విజయవాడ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్‌సీహెచ్ లావణ్య, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, రెండు జిల్లాల అసిస్టెంట్ ఎక్సైజ్‌సూపరింటెండెంట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం ఎక్సైజ్ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గొల్లపూడిలోని శ్రీసాయి కృష్ణ వైన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిరికార్డులను పరిశీలించారు. మద్యం దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వనిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అక్రమ విక్రయాలకు తావులేకుండా తగినజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## సమయపాలన లేని అద్దె బస్సులు

ఎ కొండూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఏపిఎస్ఆర్టీసి విజయవాడ డిపో నుంచి విజయవాడ ఇబ్రహీంపట్నం మైలవరం చీమలపాడు కులమ గ్రామాల మీదుగా ఏసన్నపేటకు నడుపుతున్న హైయిర్ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో విస్సన్నపేట కోనపురాజు పర్వ మాధవరం రుద్రవరం కొదవక్షములపాడు ప్రాంత ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు వ్యాపారులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల కాలంలో ఈ రహదారిన నడిచే బస్సులు సమయపాలన పాటించపోవడంతో ప్రయాణికులు గందరగోళంలో ఉన్నారు. ఇకనైనా విజయవాడ ఆర్టీసి డిపో నుండి చీమలపాడు కొదవ ఏసన్నపేట ప్రాంతాలకు నడిపే బస్సులకు సరైన వేళలు పాటించే విధంగా అద్దె బస్సుల ఓనర్లపై, డ్రైవర్లపై చర్యలు తీసుకొని సరైన సమయానికి గమ్యానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే ఈ రహదారిలో నడిచే అద్దె బస్సుల్లో ఉన్న టేప్ రికార్డర్ రానా గాన పనుల నుండి కాపాడాలని ఈ ప్రాంత ప్రయాణికులు విజయవాడ ఆర్టీసి చైర్మన్‌కు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ మౌలిక సదుపాయాలు : కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ, అక్టోబరు 23 (ప్రభాతవార్త): స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జగ్గయ్యపేట ఎస్.జి.ఎస్ కళాశాల యూజీసీ బ్లాక్, కంచికచర్ల, మార్కెట్ యార్డ్, కొండపల్లి జెడ్పీ పాఠశాల తదితర ప్రాంతాల్లో ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా రిసెప్షన్ సెంటర్లు, పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లను రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత భవన సముదాయాలు, వాటి ప్రాంగణాలు, కౌంటింగ్ హాళ్లు, గదుల్లో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవన ప్రాంగణంలో బారికేడింగ్, టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది విధుల నిర్వహణకు అవసరమైన స్థలం, రాకపోకలకు అనువైన మార్గాలపై అధికారులతో చర్చించారు. కౌంటింగ్ హాళ్లలో ఒక్కో విభాగం, వరుసకు అవసరమైన టేబుళ్ల సంఖ్య, టేబుళ్ల మధ్య ఉండాల్సిన



దూరం, అధికారులు, సిబ్బంది సులభంగా రాకపోకలు సాగించేందుకు అవసరమైన మార్గాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో అధికారులు సిద్ధం చేసిన లేఅవుట్ మ్యాప్‌లు, నివేదిక పత్రాలను పరిశీలిస్తూ గదుల కొలతలు, ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ ద్వారాలు, భద్రతాపరమైన అంశాలను అంచనా వేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లు, కౌంటింగ్ హాళ్ల ఉన్న ప్రాంగణాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రవేశ ద్వారం స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతాపరమైన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలోకి ప్రవేశించే కౌంటింగ్ అధికారులు, సిబ్బంది, ఏజెంట్ల కోసం వేర్వేరు ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, జగ్గయ్యపేట తహసిల్దార్ ఎస్.శిరీష, మున్సిపల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఎంపీడీవో అరుణ, కంచికచర్ల తహసిల్దార్ నరసింహారావు, ఇబ్రహీంపట్నం తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి : మునిసిపల్ కమిషనర్

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 23,ప్రభాతవార్త : పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అధికారులకు సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం అందించేలా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అనంతరం భవానీపురం లోని పున్నమిఘాట్‌లో నిర్వహిస్తున్న



ఆయన కృష్ణవేణి ఘాట్,పున్నమిఘాట్ ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించ డంలో పారిశుద్ధ్య కార్మికులు ఎనలేని సేవలు అందించారని ప్రశంసించారు. ఉత్సవాల సమయంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత సిబ్బంది సమన్వయంతో సేవలందించారన్నారు. అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది సమిష్టిగా పనిచేయడం వల్ల ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని పేర్కొన్నారు. దసరా ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో ఘాట్ల ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ సాధారణ పరిస్థితులను పునరుద్దరించాలని నేషనల్ సరస్ ఉత్సవ్‌ను ఆయన సందర్శించారు. ఉత్సవ ప్రాంగణంలో పారిశుద్ధ నిర్వహణ,మరుగుదొడ్ల పరిశుభ్రత,పరిసరాల నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేశం లోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవంలో పాల్గొనే లఖ్‌పతి దీదీలకవసరమైన ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సరస్ ఉత్సవ్‌ను సందర్శించే ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆనందకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేలా పారిశుధ్య నిర్వహణ,మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలనాయక్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల భాధ్యత కీలకం : అదనపు కమిషనర్ చంద్రశేఖర్

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 23,ప్రభాతవార్త : ఎన్నికల ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల భాధ్యత కీలకమని అదనపు కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్



పేర్కొన్నారు. రెండవ సాధారణ పురపాలక సంఘ ఎన్నికలు-2026 నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ అథ్వర్యంలో బుధవారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్ధేశించిన నిబంధనలు,మార్గదర్శకాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు చేపట్టాల్సిన ఏర్పాట్లు,ఓటర్ల గుర్తింపు,బ్యాలెట్ పత్రాల నిర్వహణ,ఓటు వేసే విధానం,బ్యాలెట్ బాక్సుల వినియోగం,పోలింగ్ ముగిసిన అనంతరం అనుసరించాల్సిన విధివిధానాలపై స్పష్టత కల్గి ఉండాలని సూచించారు. శిక్షణలో వివరించిన అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, తమకు కేటాయించిన ఎన్నికల విధులను భాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమన్వయం చేసుకుంటూ,ఎనినకల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను శిక్షణా సమయంలో నివృత్తి చేసుకొని పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన ముందస్థు అవగాహనతో సిద్దంగా ఉండాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులను ఎన్నికల విధివిధానాలు,పోలింగ్ నిర్వహణ,ఎన్నికల సామాగ్రి వినియోగం,పోలింగ్ సమయంలో పాటించాల్సిన నిబంధనలు,పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది,శిక్షణ నోడల్ అధికారి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్,ఎన్నికల అధికారులు,ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సిబిఐ అధికారులు

### - గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో విచారణ ప్రారంభించిన వైనం

విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 23,ప్రభాతవార్త : రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కస్టోడియల్ డెత్‌కు గురైన సాయికృష్ణ కేసులో సిబిఐ ఎంటరైంది. శుక్రవారం 8 మందితో కూడిన సిబిఐ బృందం సాయికృష్ణలాకప్ డెత్ కేసు విచారణ నిమిత్తం కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. అక్కడ సాయికృష్ణను లాకప్ లోను,స్టేషన్ పై అంతస్థు లోను చిత్రహింసలు పెట్టిన వైనంపై పలు కీలకమైన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. పైనున్న ఫ్లోరుకు ఎందుకు సున్నం వేయాల్సి వచ్చింది, అనే ప్రశ్నలను కూడా అధికారులను సంధించినట్లు తెలియవచ్చింది.ఈ ఫ్లోర్‌లో సాయికృష్ణను హింసించినప్పుడు గోడ మీద అయిన రక్తపు మరకలు కనిపించకుండా ఉండటానికి గాను అప్పటి స్టేషన్ అధికారి అథ్వర్యంలో సున్నం వేయించారని ఇప్పటికే సిట్ దర్యాప్తులో వెలుగు చూసిన వైనం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిబిఐ అధికారులు ఈ కేసులో లోతుగా విచారణ చేపట్టారు. ఈ కేసులో పలువురు స్టేషన్ సిబ్బందిని కూడ సిబిఐ అధికారులు విచారించినట్లు సమాచారం.సాయికృష్ణ మృతి చెందిన అనంతరం అతని బాడీని ఏం చేశారు. ఎక్కడ దహనం చేశారు అనే విషయంపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మైనార్టీ ముస్లింలను దగా చేసిన కూటమి ప్రభుత్వం

ఎ కొండూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వంలో జగనన్న ముస్లిం మైనార్టీల ఆడపిల్లల పెళ్లిళ్ల సమయంలో రూ.50,000 ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న సమయంలో కూటమి ప్రభుత్వం గత సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ఇస్తున్న రూ.50 వేలు కాదు మా ప్రభుత్వంలో లక్ష రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిన అధినాయకుడు తీరా ఎన్నికలు జరిగాక మైనార్టీ ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారం చేపట్టాక జగనన్న ఇచ్చిన రు.50,000 దేవుడెరుగు, రెండేళ్లు దాటిన పాలనలో మైనార్టీ ముస్లిం మహిళల పిల్లలకు ఆడపిల్లలకు చంద్రన్న లక్ష రూపాయలు దుల్హన్ పథకం మంజూరు కాకపోవడంతో మైనార్టీ వర్గాల ప్రజలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. ఎన్నికల ముందు మైనార్టీల సంక్షేమానికి బాకా ఊదిన కూటమి నాయకులు తీరా అధికారం చేపట్టాక 50 వేలకు బదులు లక్ష రూపాయలు దుల్హన్ పథకం కింద పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు అందజేస్తామని వాగ్దానాలు చేసి అధికారం చేపట్టాక తీర మైనార్టీ ఆడపిల్లల పథకాలను అడ్రస్ లేకుండా చేయటం ఎంతవరకు సబమని పేద ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సార్వత్రిక ఎన్నికల ముందు మైనార్టీ వర్గానికి ఇచ్చిన ఎన్నో వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేసి ముస్లిం మైనార్టీ వర్గాల నట్టేట ముంచారని మైనార్టీ వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో జగనన్న పేద ఆడపిల్లల పెళ్లిళ్ల సమయంలో అందజేసిన రూ.50 వేల పథకాన్ని, అధికారం చేపట్టిన గత రెండేళ్ల పాలనలో అమలులో లేని ఈ దుల్హన్ పథకాన్ని వివాహాలు చేసుకుంటున్న ఆడపిల్లలకు చంద్రన్న ఇకనైనా అమలు చేసి పేద కుటుంబ ఆడపిల్లల తల్లిదండ్రులను ఆదుకొని వారి కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లివిరిసేలా చేయాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ తిరువూరు ఏ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాలకు చెందిన పేద ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## గణితశాస్త్ర పోటీల్లో ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ

పెనమలూరు అక్టోబరు23,ప్రభాతవార్త :

ఇండియన్ ఒలంపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మ్యాథమ్యాటిక్స్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచడంతో శుక్రవారం కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సూరయ్య మాట్లాడుతూ ఇటీవల మ్యాథమ్యాటిక్స్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆథ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఒలంపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మ్యాథమ్యాటిక్స్ పరీక్షా ఫలితాల్లో మొగల్రాజపురం నారాయణ సీఓ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న ఎన్.రామసాయి



కార్తీక్,ఎం.శ్రీమిహిర్,జి.దైవిక్ రోహన్,9వ తరగతి చదువుచున్న ఎన్.మహిజ ఉత్తమ ప్రతిభను కనబరచి అర్హత సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూరయ్య,సెంట్రల్ కార్యాలయం కోఆర్డినేటర్ రవికుమార్,డీన్‌కేఎస్,ఏజీఎం మురళీకిషోర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు.

## గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఇరువురి పై చర్యలు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఇద్దరు ఆప్కాస్ ఉద్యోగులపై చర్యలుతీసుకోవడం జరిగిందని నగర కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ కే.మయూర్ అశోక్ వెల్లడించారు. జిఎంసిలో మలేరియా విభాగంలో ఆప్కాస్ లో వర్కర్ గా పనిచేసే మందా కిషోర్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు, జిఎంసిలో ఆప్కాస్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించే షేక్ గౌస్ పీరా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకుపై ఇద్దరినీ ఉద్యోగాల నుండి తొలగించేందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కు , ఆప్కాస్ ఎండీకి లేఖలు పంపినట్లు తెలిపిన కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రచారాల్లో ఉద్యోగులు ఎట్టి పరిస్తితుల్లో పాల్గొనకూదని, పాల్గొంటే ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పిడుగు పాటుకు వ్యక్తి మృతి

రొంపిచర్ల, అక్టోబర్ 23,ప్రభాతవార్త : పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సం టన మండల కేంద్రమైన రొంపిచర్లలో శుక్రవారం జరిగింది.గ్రామానికి చెందిన పమ్మి గోవిందరెడ్డి (46) సుబ్బారెడ్డి కాలనీలో దగ్గర ఉన్న తన పొలమునకు వెళ్ళుతున్నారు.ఆ సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా, అక్కడ సమీపంలో ఉన్న చెట్టు కింద వెళ్ళారు.ఆ సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు చెట్టు కింద కూర్చుని ఉన్న గోవిందరెడ్డి మీద పడటంతో స్పృహ కోల్పోయి పడిపోయారు.సమీపంలో ఉన్న పొలాల్లో పనులు చేస్తున్న రైతులు, కూలీలు అక్కడికి వచ్చి పిడుగు పడిన ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తీసుకుకెళ్ళుతుండగా మార్గమధ్యలో మృతి చెందారు.కాగా మృతికి భార్య,ఒక కుమార్తె ఉన్నారు.ఈ సంటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ఏపీలో స్టార్ హెల్త్ హోమ్‌హెల్త్ కేర్ సేవలు 4.2రెట్లు పెంపు

విజయవాడ, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఏపిలో ఈ ఏడాది 7,895 మలేరియా, 1,475 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, మలేరియా కేసులు గత ఏడాదితో పోలిస్తే 27.9 పెరిగాయని, జ్వర లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని, నీరు నిల్వ లేకుండా చూడటం, దోమతెరలు, పూర్తి చేతుల దుస్తులు వాడి నివారించవచ్చని స్టార్‌హెల్త్ ప్రతినిధులు తెలిపారు. తమ కస్టమర్లలో ఇంటి వద్ద వైద్య సేవల వినియోగం 4.2 రెట్లు పెరిగిందని వెల్లడించింది. వైద్య సమాచారం కోసం 7200222333 నంబర్‌కు, ఉచిత 24 గంటల వర్చువల్ డాక్టర్ కన్సల్టేషన్ కోసం స్టార్ హెల్త్ కస్టమర్ యాప్‌ను సంప్రదించవచ్చని తెలిపింది.

## ఎన్‌హెచ్-30 బాడవ టోల్‌ప్లాజా ఆదాయానికి గండి కొడుతున్న కొత్తగూడెం రోడ్డు

ఎ కొండూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త : విజయవాడ తిరువూరు జాతీయ రహదారి 30పై ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు పంచాయతీ శివారు బాడవ టోల్ ప్లాజాకు వచ్చే ఆదాయానికి ప్రతిరోజు టోల్ ప్లాజాకు కిలోమీటర్ దూరంలో ఉన్న కొత్తగూడెం మంగాపురం రుద్రవరం వెళ్లే రోడ్డు నుండి అనేకమంది వాహనదారులు దొడ్డిదారిన వెళ్తూ టోల్ ప్లాజా కొచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రతిరోజు విజయవాడ ఇబ్రహీంపట్నం మైలవరం పుల్లూరు కొత్తగూడెం క్రాస్ రోడ్డు నుండి మంగాపురం రుద్రవరం మీదుగా పాలూరు వాహనచోదకులు దొడ్డి దారిన వెళుతుండటంతో ఎన్‌హెచ్-30 టోల్ ప్లాజాకి వచ్చే ప్రతిరోజు ఆదాయంలో వందలాది రూపాయలు గండి పడుతుంది. ఇకనైనా ఈ జాతీయ రహదారిపై కొత్తగూడెం క్రాస్ రోడ్డు వద్ద దొడ్డిదారిన రుద్రవరం వైపు నూజివీడు గంపలగూడెం విస్సన్నపేట రెడ్డిగూడెం ప్రాంతాలకు వెళుతున్న టోల్ ప్లాజా ఫీజు చెల్లించకుండా వెళుతున్న ఈ వాహనదారుల కోసం కొత్తగూడెం క్రాస్ రోడ్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి దొడ్డిదారిన వెళ్ళే వాహనదారుల ఆట కట్టించాలని వారి వద్ద నుండి టోల్ ప్లాజా ఫీజు వసూలు చేసి వారి ఆటలు ఆట కట్టించాలని ఈ ప్రాంత ప్రజలు రైతులు వ్యాపారులు పాలూరు ఎన్‌హెచ్-30 జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు.

## కంభంపాడు సెగ్మెంట్ ఎంపీటీసీ వైసిపి అభ్యర్థినిగా కొచ్చర్ల రమ్య నామినేషన్

ఎ కొండూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలం కంభంపాడు ఎంపీటీసీ టూ సెగ్మెంట్ అభ్యర్థిగా కొచ్చర్ల రమ్య పార్టీ శ్రేణుల నాయకుల కార్యకర్తల మధ్య అట్టహాసంగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ నెంబర్ సీనియర్ నాయకుడు నరెడ్ల వీరారెడ్డి వైసిపి ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) వైసిపి మండల యూత్ అధ్యక్షుడు చెమట రామకృష్ణ (రేజా) వైసిపి జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ కోట పుల్లారావు మాజీ జెడ్పిటిసి మెంబర్ వైసిపి మండల అధ్యక్షుడు



భూక్యాగనియా గంధం వెంకన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు. కంభంపాడు నుండి వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు కోలాహలంగా పాల్గొనగా అట్టహాసంగా కొచ్చర్ల రమ్య ఎంపిటిసి అభ్యర్థిగా సెగ్మెంట్లో నామినేషన్ వేశారు.

## కనువిందు చేసిన అమరావతి నాట్య ఉత్సవం

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 23,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా కె.ఆర్.కె. ఎం.మెమోరియల్ అకాడమీ, గుంటూరు మరియు క్రియేటివిటి అండ్ కల్చర్ కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి అమరావతి నృత్యోత్సవాలు అక్టోబర్ 23,24 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో మొదటి రోజు సభా కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ఏ.పి.ట్యాక్స్ బార్ అసోసియేషన్,రామరాజు శ్రీనివాస్, కళారత్న అవార్డు గ్రహీత రాయన గిరిధర్ గౌడ్,సరస్వతీ పుత్ర డాక్టర్ భూసురపల్లి




వెంకటేశ్వర్లు, ఆలయపాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య లు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కేఆర్‌కెఎం శిష్యబృందంచే స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభమైంది .ఓడిస్సి నృత్యాన్ని ప్రీతి మహాపాత్ర హైదరాబాద్, కూచిపూడి నృత్యం,చల్లా వేదవల్లి, హైదరాబాద్, భరతనాట్యం,చెరుకు అనుష్క,హైదరాబాద్ వారు కళాకారులు దేశవ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చి అనేకమంది శిష్యులను తయారు చేస్తున్నారు.తమ తమ బాణీల్లో చక్కటి హావాభావాలతో, నృత్యభంగిమలతో కనువిందుగా నృత్యప్రదర్శన చేసి అభిమానులను అలరించారు .సభాధ్యక్షురాలు కోకా విజయలక్ష్మీ తొలి పలుకులతో కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ అధ్యక్షులు కళారత్న నాట్యాచార్య కాజ వేంకట సుబ్రహ్మణ్యం ,అతిథులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## తుళ్లూరు పీహెచ్‌సీలో ఏసీబీ దాడి

### రూ.25 వేల లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైద్యాధికారి

తుళ్లూరు, అక్టోబర్23, ప్రభాతవార్త: తుళ్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. శుక్రవారం పీహెచ్‌సీ ప్రాంగణంలోనే ఈ దాడి జరిగింది.

**రూ.25 వేలు లంచం డిమాండ్:**

అదే ఆసుపత్రిలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు అనే ఉద్యోగి నెల రోజుల పాటు సెలవులో ఉన్నారు. ఈ క్రమంలో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఆ నోటీసులను క్లియర్ చేసి, సమస్యను పరిష్కరించడానికి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తనకు ఒక నెల జీతం లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



**రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ:**

వైద్యాధికారి వేధింపులు తట్టుకోలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ టీ.వీ.వీ. ప్రతాప్ కుమార్, సీఐ కుమ్మరి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం తుళ్లూరు పీహెచ్‌సీలో నిఘా పెట్టింది. బాధితుడి నుంచి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రూ. 25,000 లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి రసాయన పరీక్షల అనంతరం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వైద్యాధికారిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని కోరారు

## క్రాంప్టన్ నుండి ఆల్‌ఇన్‌వన్ వంటగది ఉపకరణం

### - అమియో చాప్ ఎన్ పీల్ ఆవిష్కరణ

విజయవాడ, అక్టోబరు 23, ప్రభాతవార్త : వంటింటి పనులు సులభంగా చేసే లక్ష్యంతో ఒకే ఉపకరణం వెల్లుల్లి ఒలవడం, కూరగాయలు తరగడం, గిలకొట్టడం వంటి రోజువారీ వంట పనులు చేయడానికి అమియో చాప్ ఎన్ పీల్‌ను ఆవిష్కరించినట్లు క్రాంప్టన్ గ్రీవ్స్ కిచెన్ అప్లయన్సెస్ బిజినెస్ యూనిట్ హెడ్ ఆనంద్ కుమార్ ఎన్ తెలిపారు. వాసన అంటకుండా వెల్లుల్లి ఒలవడం, వేగంగా, సమానంగా తరగడం, పారదర్శక గిన్నెతో పదార్థాలను గమనించే సౌలభ్యం, విడదీయగల భాగాలతో సులభ శుభ్రత ప్రత్యేకతగా ఈపరికరం చిన్న వంటగదులు, బిజీ కుటుంబాలకు అనుకూలమన్నారు.

## ఎన్నికల నిర్వహణ పై పోలింగ్ సిబ్బందికి అవగాహన

**తెనాలి మున్సిపాలిటీ అక్టోబర్23(ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఓ.పి.ఓలకు (అధర్ పోలింగ్ ఆఫీసర్) లకు శుక్రవారం పట్టణంలోని జెఎంజె కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఎన్నికల విధుల నిర్వహణ, పోలింగ్కు సంబంధించిన నియమ నిబంధనలు, విధుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియలో పాటించవలసిన జాగ్రత్తలు, ఎన్నికల సామగ్రి వినియోగం, ఎన్నికల



ప్రవర్తనా నియమావళి మరియు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మరియు ఎన్నికల సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని, అలాగే పోలింగ్ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అసిస్టెంట్ ఎలక్షన్ అధారిటీ మరియు కమీషనరు, తెనాలి పురపాలక సంఘము వారు సమగ్ర అవగాహన కల్పించారు.తదుపరి, శిక్షణా కార్యక్రమమునకు హాజరైన సిబ్బంది అందరికి పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్ ఫారంలను అందించుట జరిగినది. ఈ కార్యక్రమము నందు పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, మునిసిపల్ మేనేజరు వారు, అసిస్టెంట్ ఎలక్షన్ అధారిటీ మరియు కమీషనరు రామ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పొన్నూరు మండలంలో 78నామినేషన్లు దాఖలు

**- ముగిసిన నామినేషన్ల పర్వం - వివరాలు వెల్లడించిన ఎన్నికల అధికారి విజయలక్ష్మి**

**పొన్నూరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పొన్నూరు మండలంలో వివిధ పార్టీలకు సంబంధించి మొత్తం 78నామినేషన్లు దాఖలైనట్లు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, స్థానిక సంస్థల పొన్నూరు మండల ఎన్నికల అధికారి విద్యాధర విజయలక్ష్మి చెప్పారు.



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని ఎన్నికల అధికారి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలో మొత్తం 16ఎంపిటీసి స్థానాలకు నామినేషన్లను స్వీకరించడం జరిగిందన్నారు. అందులు జనసేన పార్టీ తరపున-9, తెలుగుదేశం పార్టీ తరపున-33, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ తరపున-35, స్వతంత్ర అభ్యర్థి ఒకరు నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు. జడవల్లి ఎంపిటీసి స్థానానికి ఏడు నామినేషన్లు అత్యధికంగా నమోదైనట్లు చెప్పారు. అత్యల్పంగా నాలుగు నామినేషన్లు మునిపల్లె, పచ్చలతాడిపర్రు, ఉప్పరపాలెం, పెదపాలెం, ములుకుదురు, నండూరు, మాచవరం స్థానాలకు నాలుగు చొప్పున నమోదైనట్లు చెప్పారు. ఉప్పరపాలెం ఎంపిటీసి స్థానానికి స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేసినట్లు చెప్పారు. దొప్పలపూడి, మన్నవ, మామిళ్ళపల్లి ఎంపిటీసి స్థానాలకు ఆరేసి చొప్పున నామినేషన్లను వేసినట్లు తెలిపారు. నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనావళిని అనుసరించి సహకరించారన్నారు. శనివారం ఉదయం 8గంటల నుంచి నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఈ పరిశీలన కార్యాక్రమానికి నామినేషన్లు దాఖలు చేసిన వారిని హాజరుకావాల్సిందిగా కోరామన్నారు. రాబోయే మిగితా ఎన్నికల ప్రక్రియకు కూడా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు, ఓటర్లు సహకరించాలని విజయలక్ష్మి కోరారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సహాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ తదితరులున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో అర్బన్ ఎస్సై బలగాని జగన్మోహనరావు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**-రోటరీక్లబ్ కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ**

**పొన్నూరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు, అవసరార్థులు సద్వినియోగం చేసుకోవాలని రోటరీక్లబ్ కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ కోరారు. స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ వైద్యులు డాక్టర్ రాము



కందుల, డాక్టర్ యశ్వంత్ పమిడి, డాక్టర్ మౌనిష విలువైన స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అదేవిధంగా ముందస్తు వచ్చే క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. 92మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జవ్వాజి సోమశేఖర్, చేబ్రోలు బసవయ్య, తోట భానుప్రసాద్, బివి చౌదరి,కొత్తమాసు రామకృష్ణ తదితరులున్నారు.

## రూ.7.38లక్షల ఆదాయం

**పొన్నూరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** గుంటూరు పట్టణంలోని ఆర్ అగ్రహారంలో కొలువై ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం లెకి ౖంచినట్లు కార్య నిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. దేవాలయంలోని అన్నీ హుండీలను తెరచి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.7,38, 382ఆదాయం సమకూరిందన్నారు. ఇక్కడ దేవాలయంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే హుండీలను తెరచి కానుకలను లెక్కించడం జరుగుతుందన్నారు.



భక్తులకు కూడా కానుకలను హుండీలలో సమర్పించాలని కోరారు. కానుకలు అమ్మవారికి చెందాలంటే తప్పనిసరిగా హుండీలో సమర్పిస్తేనే నెరవేరుతుందన్నారు. కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారులు యజ్ఞనారాయణ, వెంకటేశ్వర్లు, దుర్గారావు పర్యవేక్షించారు.కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భూమా పాపారావు, దేవాదాయ ధర్మాదాయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఉత్సవ కమిటి ఛైర్మన్ కోట శేషగిరి, యార్డు డైరెక్టర్ కొనకళ్ళ సత్యం, కాకుమాను శ్రీనివాసరావు, పద్మనాభుని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది తమ విధులను తెలుసుకోవాలి

**తెనాలి రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి**

**పొన్నూరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, వహిస్తే ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.



సిబ్బంది వారి విధులను పూర్తిగా తెలుసుకొని సక్రమంగా నిర్వహించేవిధంగా తర్ఫీదు పొందాలని తెనాలి రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి ఆదేశించారు. మండల పరిధిలోని చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కె.శ్రీరమణి మాట్లాడుతూ పిఓలు, ఏపిఓలు పూర్తిస్థాయిలో శిక్షణ పొందినట్లయితే పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం అనంతరం ఎన్నికల సామా గ్రి పంపిణీ చేసే కేంద్రాన్ని, ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేపట్టే ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో అన్నిశాఖల అధికారులదే కీలక పాత్ర అని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, అర్బన్ సిఐ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలు మండలంలో 102 నామినేషన్లు దాఖలు

**ఎన్నికల అధికారి కోమలి పద్మ**



**చేబ్రోలు(పొన్నూరు), అక్టోబర్ 23,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలంలోని 21ఎంపిటీసీ స్థానాలకు మొత్తం 102నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి, స్థానిక సంస్థల చేబ్రోలు మండల ఎన్నికల అధికారి కోమలి పద్మ తెలిపారు. స్థానిక ఎన్నికల కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జనసేన పార్టీ తరపున-14, తెలుగుదేశం పార్టీ తరపున-40, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ తరపున-38, ఇతర పార్టీలకు సంబంధించి-1, స్వతంత్ర అభ్యర్థులు-8 మొత్తం వెరసి 102మంది నామినేషన్లను దాఖలు చేశారని చెప్పారు. మంచాల ఎంపిటీసి స్థానానికి అత్యధికంగా 7నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. శనివారం ఉదయం 8గంటల నుంచి నామినేషన్ల పరిశీలనా కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో నామినేషన్‌లు దాఖలు చేసిన వారు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ, ఎంపిడిఓ ఊహారాణి తదితరులున్నారు.

## ఎంపిటిసి అభ్యర్థులుగా 31 మంది నామినేషన్లు

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), అక్టోబర్ 23, ప్రభాతవార్త :** ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా మూడవ రోజు 31 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకర్ శుక్రవారం తెలిపారు. మండలంలో మొత్తం 13 ఎంపిటిసి స్థానాలు ఉండగా మొదటి రోజు 15, రెండవ రోజు 32, మూడవ రోజు 31 నామినేషన్లు, మొత్తం మూడు రోజులకు కలిపి 78 నామినేషన్లు అందినట్లు వెల్లడించారు. టిడిపికి 42,



వైసీపీ 25, జనసేన పార్టీ 9, బిజెపి1, ఇండిపెండెంట్ 1 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈరోజుతో ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ ముగిసి న్నట్లు తెలిపారు.

## మండలంలో ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్లు

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), అక్టోబర్ 23, ప్రభాతవార్త :** వట్టిచెరుకూరు మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ అత్యంత ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని దని సీఐ బాలకృష్ణ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ, ఆర్వో లు మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ సమగ్ర భద్రతా ప్రణాళికను సిద్ధంచేసి అమలు చేసిందని పేర్కొన్నారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 13 ప్రాదేశిక ఎంపీటీసీ నియోజకవర్గం స్థానాల్లో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని వెల్లడించారు. గత మూడు రోజులుగా కొనసాగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు 78 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. మూడో రోజు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉన్నందున, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లు వేసేందుకు పోలీసు శాఖ తగిన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు. మండలంలో ఇప్పటి వరకు జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పటిష్టం చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించిదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను కొనసాగించినట్లు తెలియజేశారు. ప్రజల సహకారంతోనే ఈ విధంగా జరిగిందని చెప్పారు.

## వివిఐటియూలో ఘనంగా ప్రారంభమైన ఆస్టియాన్ సదస్సు

**పెదకాకాని, అక్టోబర్ 23. ప్రభాతవార్త:**
వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ııది) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ˊఆస్టియాన్ (తిళీగిళి.వీవి) ఇన్నోవేట్




బియాండ్ బౌండరీస్ రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంబమైందని విశ్వవిద్యాలయ ప్రోఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ (శీదితిశి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (దినివీ) శ్రీ కేశినేని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కేశినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులను యువత అందిపుచ్చుకుంటూ, సమాజంలోని సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. యువత ఆలోచనలను కార్యరూపంలోకి తెచ్చి, విజయవంతమైన వ్యాపారాలుగా మార్చడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ప్రశంసించారు. ఈ రెండు రోజుల సదస్సులో భాగంగా విద్యార్థుల్లోని వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికితీసేందుకు వెంచర్ లాంచ్‌ప్యాడ్ ఫ్రమ్ ఐడియా జనరేషన్ టు బిజినెస్ క్రియేషన్త్ వర్క్‌షాప్‌తో పాటు ˊస్పేస్ స్పీక్త్, ˊటార్స్ వార్స్త్, ˊఆస్ట్రో పిచ్త్, ˊప్రాంప్ట్ ఆర్బిట్త్, ˊఐడియా నోవ్తా తదితర వినూత్న సాంకేతిక పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిఐటియూ రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జున రెడ్డి, జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ ఆళ్ల కళావతి, డైరెక్టర్ (రీసెర్చ్ డెవలప్‌మెంట్) ప్రొఫెసర్ ఎమ్.వై. భానుమూర్తి, టిఎల్‌సి హెడ్ డాక్టర్ రావెల నవీన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ పి.ఎస్.ఎన్. కృష్ణప్రసాద్, డాక్టర్ సి.హెచ్. నాగసాయి కళ్యాణ్, అధ్యాపకులు మరియు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్ల లక్ష్మమ్మకు తెదేపా నాయకుల ఘన నివాళి

**మంగళగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** ముంగళగిరి 29వ వార్డు టిప్పర్ల బజార్లో అవార్డు తెలుగు యువత నాయకులు ఇండ్ల మణికంఠ, సాయిరాం నాయనమ్మ ఇండ్ల లక్ష ్మమ్మ సంస్మరణ కార్యక్రమం జరిగింది. లక్ష ్మమ్మ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ



ఇబ్రహీం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవాడ దుర్గారావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల వైఎస్ఆర్సిపీ అధ్యక్షులు నాలి వెంకట కృష్ణ, వివిధ రంగాల ప్రముఖులు పితాళ్ళ మస్తాన్ రావు, పితాళ్ళ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు ఎండీ రఫీ, ఇండ్ల వెంకట రామారావు, శ్రీనివాసరావు, రజిని, గద్దం రమాదేవి, షేక్ కాజా, బాజీ భచ్చి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ

**మంగళగిరి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** ఈనెల 11వ తేదీన జరిగిన ఐ క్యాంపు లో పరీక్షించిన వారికి అవసరం అయిన వారికి ఇస్తామన్న కళ్లజోళ్ల శుక్రవారం మంగళగిరిలోని నన్నపనేని లక్ష్మి కళ్యాణమండపంలో (వైష్ణవి) పంపిణీ కార్యక్రమం జరిగింది. నన్నపనేని బాపనయ్య,సీతారావమ్మ లక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నన్నపనేని నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్ వేసుకున్న వారంతా గుండె పరీక్షలు చేయించుకోవడం మంచిదని అన్నారు.156 మందికి ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## 25న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 23,ప్రభాతవార్త :** ఎక్కువకాలం ఎలా యాక్టివ్‌గా ఉంటూ లైఫ్‌ని లీడ్ చేయవచ్చో తెలియజేసే ఆరోగ్యసభ కార్యక్రమం స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుంది.సంస్థ కార్యాలయంలో అక్టోబర్ 25న ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే ఆరోగ్యసభకు డాక్టర్ రవికుమార్ నిమ్మల, డాక్టర్ సిహెచ్ ఎల్ ఎస్ హర్షిత లు ఎన్ని ఆరోగ్యసమస్యలున్నా అన్నింటిని అధిగమించి ఎక్కువ కాలం ఆనందంగా ఉండడం ఎలా అనే అంశంపై పాల్గొనే వైద్యులు వివరిస్తారని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యాభి లాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేస్తుకోవాలని అవగాహన సంస్థ ఆకాంక్షిస్తుంది.ఈ ఆరోగ్యసభకు అందరూ ఆహ్వానితులే.

## పెదకాకాని ఎంపీటీసీ 2లో సీపీఐ అభ్యర్థిగా రెంటాల కుమారి నామినేషన్

**పెదకాకాని, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో పెదకాకాని 2వ ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థిగా రెంటాల కుమారి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా సహాయ కార్యదర్శి దర్శి చిన్ని తిరుపతయ్య, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు రావుల అంజిబాబు, పాటిబండ్ల డేవిడ్‌రాజు, నంబూరు సీపీఐ కార్యదర్శి కూసం నాగిరెడ్డి,




దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, ఆర్. మోజేష్ బాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, పేదల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే రెంటాల కుమారిని ప్రజలు ఆదరించాలని కోరారు.

## ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా
## లలితా పీవీఎస్ ఇన్స్టిట్యూట్లో అవగాహన

**గుంటూరు పొలిటికల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** అక్టోబర్ 29న నిర్వహించనున్న ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకుని, లలితా పీవీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో అక్టోబర్ 23 నుంచి 29వ తేదీ వరకు పక్షవాతం బ్రెయిన్ స్ట్రోక్ పై పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పి.వి. రాఘవ శర్మ తెలిపారు.ఈ ఏడాది



ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ ఇచ్చిన ˊప్రతి నిమిషం విలువైనది – పక్షవాత లక్షణాలను గుర్తించండి, సకాలంలో స్పందించండి, మెదడును కాపాడండి” అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పక్షవాతం వచ్చినప్పుడు ప్రతి నిమిషం ఎంతో కీలకమని, లక్షణాలను గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందడం ద్వారా మెదడుకు జరిగే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత స్ట్రోక్ రిస్క్ స్క్రీనింగ్ డెస్క్ను ఆసుపత్రి సీఈఓ డాక్టర్ అనురాగ్ ప్రారంభించారు. ఈ డెస్క్ అక్టోబర్ 29 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ఉచితంగా రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయులు, బాడీ మాస్ ఇండెక్స్ పరీక్షలు నిర్వహించి, రిస్క్ కార్డు ద్వారా పక్షవాతం వచ్చే ప్రమాద స్థాయిని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.అలాగే, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు డైట్ అడ్వైస్, శారీరక కదలికలు, వ్యాయామాల ప్రాధాన్యతను తెలియజేˊ ందుకు ఫిజియోథెరపీ అవగాహనా సేవలను కూడా అందిస్తున్నా రు. పక్షవాతం అనంతరం కోలుకోవడం లో ఫిజియోథెరపీ పాత్ర, రోగుల పునరావాసం, సమతుల్య ఆహారం, రక్తపోటు, మధుమేహ నియంత్రణ వంటి అంశాలపై సూచనలు అందిస్తున్నారు.పక్షవాతం లక్షణాలైన ముఖం ఒకవైపుకు వాలిపోవడం, ఒక చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం వంటి సంకేతాలను నిరక్ష్యం చేయకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలని ఆసుపత్రి యాజమాన్యం సూచించింది. ప్రజల్లో పక్షవాతంపై అవగాహన పెంపొందించడం, వ్యాధి ముప్పును తగ్గించేందుకు అవసరమైన జీవనశైలి మార్పులపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమనిన్యూరాలజి ప్రొఫెసర్ డాక్టర్ యు . వీరమ్మ తెలిపారు.న్యూరాలజి ప్రొఫెసర్ డాక్టర్ యు . వీరమ్మ ఈ కార్యక్రమంలో లలిత గ్రూప్ అఫ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ పై.వి. రాఘవశర్మ, సీఈఓ డాక్టర్ అనురాగ్, సీనియర్ న్యూరో కన్సల్టన్ట్ డాక్టర్ వీరమ్మ , సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎన్ . శ్రీనివాసరావు , న్యూరో కన్సల్టన్ట్ డాక్టర్ఉషాకిరణ్ , డాక్టర్ అనూష, ఇతర ఫార్మా డి డాక్టర్స్ , నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా హీలియం బెలూన్ కార్యక్రమం, స్ట్రోక్ వాకథాన్, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ, ప్రజలకు పక్షవాతంపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు అక్టోబర్ 29 వరకు అందుబాటులో ఉండే ఉచిత స్క్రీనింగ్, డైట్ అడ్వైస్, ఫిజియోథెరపీ అవగాహనా సేవలను సద్వినియోగం చేసుకోవాలని లలితా పీవీఎస్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం తెలిపారు.

## మోతడకలోని చలపతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల చెస్ టోర్నమెంట్ ఎంపికలు

**గుంటూరు పొలిటికల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** చలపతి ఫార్మసీ కాలేజ్ మోతడక వేదికగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల చెస్ టోర్నమెంట్ మరియు ఎంపికలు2026 కి




సంబంధించిన టోర్నమెంట్ బ్రోచర్ ను చలపతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.వి. చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు గారు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుసంధానమైన కళాశాలలు పాల్గొనవచ్చు మరియు ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు విశ్వవిద్యాలయ చదరంగం టోర్నమెంట్ కు అర్హత సాధిస్తారు అని వ్యక్తపరిచారు..చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు గారు ఇలాంటి పోటీలు మరి ఎన్నో నిర్వహించాలని దిశానిర్దేశం చేసారు.

## నామినేషన్లకు తెర
## 48 నామినేషన్లు దాఖలు

**టీడీపీ నుంచి 43 మంది, వైసీపీ నుంచి నలుగురు, కాంగ్రెస్ 1**

**యడ్లపాడు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. యడ్లపాడు మండలంలో మూడు రోజుల పాటు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్



అధికారి (ఆర్వో) వై నాగయ్య వివరాలు వెల్లడిస్తూ.. నామినేషన్ల స్వీకరణ తొలిరోజు ఏడు నామినేషన్లు, రెండో రోజు 28 నామినేషన్లు, మూడో రోజు 13 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. మూడు రోజుల పాటు మొత్తం 48 నామినేషన్లు అందినట్లు పేర్కొన్నారు.పార్టీల వారీగా పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ తరఫున 43 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఆర్వో వెల్లడించారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో తదుపరి ఎన్నికల నిర్వహణపై అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు దృష్టి సారించారు. నామినేషన్ల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, నామినేషన్ల ఉపసంహరణ వంటి తదుపరి ఎన్నికల ఘట్టాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీకి విద్యుత్తు నిలిపివేత

**- భారీగా విద్యుత్ బకాయిలు**

**- అంధకారంలో ఉద్యోగులు,కార్మికులు**




**కారంపూడి,అక్టోబర్ 23, ప్రభాతవార్త :** కారంపూడి శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ విద్యుత్ బకాయలు భారీగా పెరిగాయి 89 లక్షల రూపాయలు బకాయి ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏ డి ఈ ఆనందరావు శుక్రవారం తెలిపారు. గత ఆరు నెలల నుండి శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ కార్యక లాపాలు నిలిపివేయడంతో బకాయలు చెల్లించలేదని , ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్తును నిలిపివేసినట్లు ఆయన తెలిపారు . బకాయలు చెల్లించిన వెంటనే విద్యుత్తు పునరుద్ధరణ జరుగుతుందని ఆయన తెలిపారు . విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు , కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు . విద్యుత్ బకాయాలను చెల్లించి విద్యుత్తును అందించే విధంగా యాజమాన్యంతో చర్చలు జరపాలని ఉద్యోగులు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)తో చర్చించేందుకు ఈనెల 22వ తేదీన విజయవాడకు వెళ్లారు . యాజమాన్య ప్రతినిధులు మాత్రం సమావేశానికి రాకపోవడంతో కార్మికులు, ఉద్యోగులు అంధకారంలోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

